జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 10
జనవరి 2025



## జాతీయ స్థాయికి త్రివేణి విద్యార్థి ఎంపిక



# నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి





**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**తొలి ఏడాది 11 వేలకు పైగా ఉపాధ్యాయుల భర్తీ**

**ఖమ్మం 7వ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం

జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని, దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు. జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మనం ప్రస్తుతం మంత్రులుగా, ఉన్నతాధికారులుగా ఉండటానికి మన గురువులు మూలమని అన్నారు. ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. నైపుణ్యత ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యా ప్రాముఖ్యత, ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో పిల్లలకు పూర్తి పరిజ్ఞానంతో సంపూర్ణ విద్య అందించేలా డైట్ కళాశాల నుంచి ఉపాధ్యాయులు బయటకు రావాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశామని, ప్రతి సంవత్సరం ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తామని అన్నారు.

## జిల్లాలో బోర్డులు పెట్టకుండా జోరుగా వైద్యం



## సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం

**దొంగతనాలు నియంత్రణకు పటిష్టమైన రక్షణ చర్యలు**

**సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు.



# కారు పార్టీకి అంత దారుణమైన పరిస్థితి



**వరంగల్ :** చెలాయించిన నేతలు ఓడిపోయిన తర్వాత ఇప్పుడు పార్టీ ఆఫీసు గుమ్మం కూడా తొక్కడం లేదంట. దాంతో అక్కడ బీఆర్ఎస్ ఆఫీసు కూడా మూతపడిందంట. కారు పార్టీకి అంత దారుణమైన పరిస్థితి ఎక్కడ దాపురించింది?నియోజకవర్గ బాస్‌లు ఎమ్మెల్యేలే.. వారు చెప్పిందే ఫైనల్.. వారు సై అంటే సై, నై అంటే నై.. ఇలా గత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఫుల్ పవర్స్ ఇచ్చాడు. ఇంకేముంది వారి ఆగడాలు నియోజకవర్గంలో మితిమీరి పోయాయి. సొంత పార్టీ నేతలను సైతం పట్టించుకోలేదు. ఇలా మాజీ ఎమ్మెల్యేలు అందినకాడికి దోచుకున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో సైతం అప్పటి ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్ అవినీతి కి అడ్డు అదుపు లేకుండా పోయింది. పార్టీ ని పక్కన పెట్టి తన సొంతవారి కోసం చేయాల్సిదంతా చేసుకున్నారు. ముందు నుంచి గులాబీ జెండా పట్టిన వారికి మొండి చేయి చూపించారు.తహశీల్దార్ మొదలుకొని కలెక్టర్ వరకు, ఎస్సై నుండి ఎస్పీ వరకు బెదిరింపులు పాల్పడినట్లు శంకర్‌నాయక్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఆయన చెప్పిన పని చేయకుంటే గులాబీ బాస్ కేసీఆర్ కి చెప్పి ట్రాన్స్‌ఫర్ చేయించి, ఎక్కడా కూడా పోస్టింగ్ లేకుండా చేయిస్తానని వార్నింగ్ ఇచ్చే వారంట. ఓ ప్రభుత్వ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా తో దురుసుగా వ్యవహరించారు. దాంతో ఆమె జిల్లా ఎస్పీ కి, ఎఎ సంఘానికి ఫిర్యాదు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని శంకర్ నాయక్ ఏకంగా జిల్లా కలెక్టర్ ను బదిలీ చేయించారు. అప్పట్లో ఆమెకు ప్రాధాన్యత లేని పోస్టింగ్ ఇచ్చారు. అలా శంకర్ నాయక్ చెలరేగి పోవడానికి కేసిఆర్, కేటీఆర్‌ల అండదండటే కారణమంటారు.అదలా ఉంటే బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మకాం మార్చారు. తన సొంత గ్రామం అయిన పాలకుర్తి నియోజకవర్గంలోని ఊకల్ గ్రామం కు పరిమితం అయ్యారు. దాంతో మహబూబాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు బాగోగులు ఎవరికి చెప్పుకోవాలి అని తలలు పట్టికున్నాయి. నియోజకవర్గంలో ఉన్న ఇంటికి తాళం వేసి ఉండడంతో నిరాశ తో వెనుతిరిగుతున్నారు. ఇక జిల్లా పార్టీ అధ్యక్షురాలు గా ఉన్న మాజీ ఎంపీ కవిత కూడా హైదరాబాద్ లో ఉంటున్నారు. ఈమె సైతం కేటిఆర్ కు బినామీ ఉంటూ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎంపీగా ఉన్నప్పుడు పార్టీ శ్రేణులను పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి.కవిత ఇంటికి కూడా తాళం వేసి ఉంటుంది. ఎప్పుడో ఓ సారి అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారంట. ఇక ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ , జిల్లా నుండి స్త్రీ ,శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గా ప్రాతినిధ్యం వహించారు. ఈమె కూడా వ్యక్తిగతంగా వందల కోట్ల ఆస్తులు కూడా బెట్టారని జిల్లాలో టాక్. ఒక్క గిరిజనుడిని కూడా ఎదగనివ్వలేదన్న విమర్శలున్నాయి. ఆమె కూడా జిల్లా లో అందుబాటులో ఉండటం లేదు. ఆమె ఇంటికి కూడా తాళమే స్వాగతం పలుకుతుంది. ఇక జిల్లా కేంద్రంలో లో మిగిలింది ఎమ్మెల్సీ తక్కళ్ల పల్లి రవీందర్ రావు.. ఈయన రూటే సెపరేటు. పార్టీ క్యాడర్ కానీ, పార్టీ పనులు కానీ పట్టించుకోరు. నిత్యం కేసీఆర్ భజన చేయడమే ఆయన పని. ఆయన కేవలం తన వర్గం కోసమే పనిచేస్తారంట.అప్పుడు అధికారం లో ఉన్నప్పుడు పార్టీ తో రాజభోగాలు అనుభవించి, వ్యక్తి గతంగా ఎంతో లాభపడి ప్రస్తుతం ఎవరూ నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవడంతో క్యాడర్ మొత్తం గుర్రు గా ఉన్నారు. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ , మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ కవిత వేర్వేరు గా క్యాంపు కార్యాలయాలను పోటాపోటీగా ఏర్పాటు చేసుకున్నారు. ఇక అప్పటి బీఆర్ ఎస్ ప్రభుత్వం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని నిర్మించింది. ఇప్పుడు అవన్ని మూతపడ్డాయి. అధికారం పోయాక జనాలు మాకు ఎందుకు అనుకున్నారో ఏమో అటు జనానికి, ఇటు కేడర్‌కి ఎవరూ అందుబాటులో లేకుండా పోయారు.మొత్తానికి మానుకోటలో బీఆర్ఎస్ నేతల క్యాంపు కార్యాలయాలకు , బీఆర్ఎస్ కార్యాలయానికి తాళం పడటం చర్చనీయాంశంగా మారింది. అందుబాటులో ఉంటే పార్టీ క్యాడర్ కు బాధలు,కష్టలలో పాలు పంచుకోవాల్సి వస్తుందని, ఆర్థిక భారం మీద పడుతుందని కూడా జిల్లా కార్యాలయంతో పాటు అందరి క్యాంపు కార్యాలయం కు తాళం వేసుకున్నట్లు ప్రజల్లో టాక్ వినిపిస్తుంది. గత ఏడాది మొత్తం లో కేవలం 5 సార్లు మాత్రమే పార్టీ కార్యాలయం తాళం తీశారని, తీసినప్పుడల్లా గంట సమయం కు మించి ఉంచలేదని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. దీన్ని బట్టి చూస్తే బీఆర్ ఎస్ శ్రేణుల్లో వారి పట్ల , పార్టీ పట్ల ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతుంది.

# కేసుల నుంచి బయిట పడేదెలా..

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వరసగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఆయన పదేళ్ల కాలంలో ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారని అందరికీ తెలిసిందే. పేరుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అయినా ఎక్కువగా నిర్ణయాలు కేటీఆర్ తీసుకునే వారు అని అందరూ ఒప్పుకునే విషయమే. కేసీఆర్ ప్రగతి భవన్ బయటకు రారు. సచివాలయానికి కూడా ఆయన రాక అరుదుగా ఉండేది. అందుకే కేటీఆర్ పైనే ఎక్కువ మంది ఆధారపడే వారు. ఆయన చెప్పినట్లుగానే అధికారులు సయితం నిర్ణయం తీసుకునేవారు. ఇది అందరికీ తెలిసిందే. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సయితం కేటీఆర్ ఆదేశాల ప్రకారం నడుచుకునే వారు. ఆయన తీసుకునే నిర్ణయమే ఫైనల్ అయ్యేది. ఒకరకంగా చెప్పాలంటే కేటీఆర్ షాడో సీఎంగా చెలాయించారన్నది అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. ఫార్ములా ఈ రేసు కేసులో కూడా క్విడ్ ప్రోకో జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుంది. ఏసీబీ ఈ మేరకు కేసు నమోదు చేసింది. రేపు విచారణకు వెళ్లాల్సి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారంలో నిబంధనలకు విరుద్దంగా ఈఎఫ్ఓకు నిధులు బదలాయింపు.. అగ్రిమెంట్‌కు ముందే నిధులు చెల్లింపు వల్ల ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఏసీబీ ఆరోపిస్తుంది. అదే సమయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా విచారణ చేస్తున్నారు. అవుటర్ రింగ్ రోడ్డు అక్రమాణలపై అవినీతి జరిగిందని బీసీ నేత యుగంధర్ గౌడ్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఓఆర్ ఆర్ టెండర్లలో 7,380 కోట్ల మేరకు అవినీతి జరిగిందంటూ అందిన ఫిర్యాదు కూడా కేటీఆర్ మెడకు



చుట్టుకునే అవకాశాలు లేకపోలేదు. అయితే ఇప్పటివరకూ ఏసీబీకి ఫిర్యాదు మాత్రమే అందింది. కేసు ఇంకా నమోదు చేయలేదు. ఇంత పెద్దమొత్తంలో నిధులు దుర్వినియోగం జరిగాయన్న ఫిర్యాదు అందడంతో ఖచ్చితంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో కేటీఆర్ పై వరస కేసులు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో దీంతో పాటు మరికొందరు కూడా కేటీఆర్ పై ఫిర్యాదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓఆర్ఆర్ లో జరిగిన అవీనీతిపై ఈడీకి కూడా ఫిర్యాదు చేశారు.

## చదువే అభివృద్ధికి ఆధారం డాక్టర్ మట్టా

-మట్టా ఆరోగ్యం వర్ధంతి సందర్భంగా పాఠశాలకు 5లక్షల వితరణ.



సత్తుపల్లి జనవరి9 ప్రజా జ్యోతి.

రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ తన మాతృమూర్తి అయిన మట్టా ఆరోగ్యం 3వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని యుపిఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచితంగా తన మాతృమూర్తి పేరు మీదుగా నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గురువులే మూల ఆధారమని, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి చదివే ముఖ్యమైనదని, విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు కొట్టినా, తిట్టినా అది ఒక ఫిర్యాదు లాగా చెప్పవద్దని,మన అభివృద్ధి కోసం వాళ్లు పాటుపడుతున్నారని, నేను ఇదే పాఠశాలలో చదివి,ఒక డాక్టర్ గా ఉన్నత స్థాయిలో ఉన్నాను, కాబట్టి మీరు కూడా మంచిగా చదువుకొని, ఉన్నత చదువులు చదివి, పాఠశాలకు గొప్ప పేరు తీసుకురావాలని సమాజానికి,తల్లిదండ్రులకు మీరు ఆదర్శంగా ఉండాలి అని, నేటి సమాజంలో ప్రథమ శత్రువు సెల్ ఫోన్ దానిని వదిలేస్తే మన భవిష్యత్తు రూపురేఖలు మారిపోతాయని అన్నారు. పాఠశాలకు మా తల్లి పేరున రు..5 లక్షల రూపాయలను విరాళంగా అందజేస్తున్నానని, వీటి మీద వచ్చే ఆదాయం పాఠశాల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ నక్క రాజేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, గాదె చెన్నారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,గండ్ర విజయ సారధి రెడ్డి,రఫీ,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,దొడ్డ శ్రీనివాసరావు, వంగరి రాకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు సేవల ఫీడ్‌బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్

-క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను ప్రారంభించిన పోలీస్ కమిషనర్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జాతి

పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ రూపొందించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీ లతో గురువారంజరిగిన సమావేశం డీజీపీ డాక్టర్ జితేందర్ గారు క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను లాంఛనంగా ప్రారంభించారు. బాధితులు సమస్యలు విన్నవించేందుకు పోలీస్‌స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు, ఫిర్యాదులు మొదలు పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, ఈ – చలాన్, ఎఫ్ ఐ ఆర్, ఇతర సేవల గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు క్యూఆర్‌కోడ్ అందుబాటులో తీసుకొని రావడం జరిగిందని, ఈ పోస్టర్లు పోలీస్ కమిషనర్ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్, ఏసీపీ కార్యాలయల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ప్రజలు సద్వినియోగం చేసుకోని సలహాలు , సూచనలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్విక్ సాయి పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం

-దొంగతనాలు నియంత్రణకు పటిష్టమైన రక్షణ చర్యలు
-సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
-పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు. ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్ ,బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోని బస్టాండ్, ఆటో అడ్డా, రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు.పోలీసుల సూచనలు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు. ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి. స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిది చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి. ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల అభివృద్ధే నా ధ్యేయం ఎంఎల్ఏ మట్టా

సత్తుపల్లి జనవరి9 ప్రజా జ్యోతి .




ప్రజల అభివృద్ధే నా ధ్యేయం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ సలీమా ఖాతూన్ తో కలిసి, సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్ వో వాటర్ ప్లాంట్ ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సంక్షేమమే,నా ధ్యేయమని ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచినీరు అవసరమని, నీటి వలన అనేక వ్యాధులు వస్తాయని, మనం పరిశుభ్రమైన నీటిని సేవించితే 90% రోగాలు దరి చేరవని ఆమె తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా రూ 9లక్షలు రూపాయలతో ఏర్పాటుచేసిన ఈ ఆర్ ఓ ప్లాంట్,ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,మట్టా చెన్నారావు,కమల్ పాషా, మానుకోట ప్రసాద్,గంద్ర విజయసారధి రెడ్డి,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,రఫీ వంగరి రాకేష్, గఫార్,గాదె నాగు,నాగేంద్ర చారి,అప్పా చారి,కొమ్ము లక్ష్మి,రాజు ప్రసాదు,వేల్పుల ప్రసాదు, నాగరాజు,కామశాస్త్రి కాంగ్రెస్ నాయకులు, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టికెట్ లేకుంటే సినిమా హాల్ వద్దకు అనుమతి లేదు

– ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



'గేమ్ ఛేంజర్' సినిమా రైపు (జనవరి 10) రిలీజ్‌కు అవుతున్న నేపథ్యంలో ఉదయం 4 గంటలకు సినిమా ఎక్స్‌ట్రా షో సంబంధించిన ఆన్‌లైన్ టిక్కెట్లు లేకుండా సినిమా ధియేటర్ల పరిసరాలలోకి ఎవరు కూడా రావద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఇటీవల హైదరాబాదు థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలలో భాగంగా టిక్కెట్లు లేని వారిని దియేటర్ల పరిసరాలకు అనుమతించడం లేదని, అదేవిధంగా దియేటర్ల వద్ద బాణసంచా కాల్చడం నిషేధమని తెలిపారు. శాంతియుత వాతావరణానికి ప్రజలు/సినీ అభిమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
-తొలి ఏడాది 11 వేలకు పైగా ఉపాధ్యాయుల భర్తీ
-ఖమ్మం 7వ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని, దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు. జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మన ప్రస్తుతం మంత్రులుగా, ఉన్నతాధికారులుగా ఉండటానికి మన గురువులు మూలమని అన్నారు. ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. నైపుణ్యత ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యా ప్రాముఖ్యత, ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో పిల్లలకు పూర్తి పరిజ్ఞానంతో సంపూర్ణ విద్య అందించేలా డైట్ కళాశాల నుంచి ఉపాధ్యాయులు బయటకు రావాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశామని, ప్రతి సంవత్సరం ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తామని అన్నారు. డైట్ కళాశాల కాంపౌండ్ గ్రీనరీ తో పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తయారు చేయాలని అన్నారు. డైట్ కళాశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని విద్యార్థుల సహకారంతో గ్రీనరీ పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ప్రజల శ్రేయస్సు కొరకు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,ప్రస్తుత యువతలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి వ్యక్తం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, ఖమ్మం డైట్ కళాశాల నుంచి అద్భుతమైన ఉపాధ్యాయులు తయారు అయ్యారని తెలిపారు.ఉపాధ్యాయ వృత్తిని ప్రోత్సహించాలంటే నాణ్యమైన ఉపాధ్యాయులను తయారు చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందులో భాగంగా డైట్ కళాశాల పరిపాలన భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా మంచి పరిణామం అని అన్నారు. ఖమ్మం డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అనేక వసతులు ఉంటాయని, వీటిని ఉపయోగించుకోవాలని, డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని, ఇక్కడ మౌలిక వసతులను వీలైనంత త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, డైట్ కళాశాల నుంచి సమాజానికి నాణ్యమైన ఉపాధ్యాయులు బయటికి రావాలని, భవిష్యత్తు తరాల పిల్లలను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణ, డి.ఈ.ఓ. సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బోర్డులు పెట్టకుండా జోరుగా వైద్యం










-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో నకిలీ వైద్యం పేరిట అక్యూ పంచర్ అని, కేరళ వైద్యం అని, హెర్బల్ క్లినిక్ అని అర్హత లేని వారు రిజిస్ట్రేషన్ లేకుండా ఖమ్మం నగరంలో బోర్డులు పెట్టకుండా వైద్యం పేరిట పేద ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు ఉచ్చులో పడి ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి చెప్పారు. ఈ రోజు స్థానిక ట్రంక్ రోడ్డు నందు గల అక్యూ పంక్చర క్లినిక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న డాక్టర్ గా చెప్పబడుతున్న వై .నరేష్ కుమార్ అనే వ్యక్తికి అర్హతలు లేవని, అతను ఎక్కడ రిజిస్ట్రేషన్ చేయలేదని, అతనికి వైద్యం చేయవచ్చని ఏ సర్టిఫికెట్ లేదని గ్రహించి అతనిని హెచ్చరించారు. అక్కడ ఉన్న రోగులను పరిశీలించి ఎందుకు ఇక్కడకు వచ్చారు అని అడిగితే నరాలను నొక్కి చికిత్స చేస్తాడని చెపితే వచ్చాము అని తెలిపారు.ఇదే వైద్యంతో మద్ది శ్రీనివాస్ తండ్రి .వెంకయ్య (53)సంవత్సరాల, పాతలింగాల కామేపల్లి మండలం లో వ్యక్తి చనిపోయాడని కంప్లైంట్లు సబ్ ఇన్స్పెక్టర్ కి ఇచ్చారు. ఇతను తమిళనాడు రాష్ట్రంలో పుట్టి తెలంగాణ లో అనేక జిల్లాలో ప్రజలను మోసం చేస్తున్నట్లు గ్రహించి హెచ్చరించి స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ను అతని పై క్రిమినల్ కేసు బుక్ చేయాలని కోరారు అనంతరం అట్టి క్లినిక్ ని సీజ్ చేయించారు. అలాగే ఎన్టీఆర్ సర్కిల్ లో గల కేరళ వైద్యం పేరిట ఉన్న క్లినిక్ ని తనిఖీ చేసి అర్హత, లేని వైద్యం చేస్తూ ప్రజల ఆరోగ్యం ఫణంగా పెట్టి దోచుకొంటున్నట్లు గ్రహించి సీజ్ చేయించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి నందు గల ఎన్ సి డి క్లినిక్ సందర్శించి అసంక్రమణ వ్యాధుల చికిత్సల గురించి వాకబ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి కి నిరు పేదలు వస్తారని వారిని పరీక్షించి సరైన మందులు ఇచ్చి చికిత్సలు అందించాలని తెలిపారు. మందుల స్టోర్, ల్యాబ్ ను పరిశీలించి, కేటాయించిన స్టాఫ్ నర్సులు ఇక్కడే పనిచేసే విదంగా చూడాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ తో చెప్పారు. అనంతరం సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ను పరిశీలించి e-ఔషధి ఎప్పటికప్పుడు అప్ డేట్ జరగాలని ప్రతి ఆరోగ్య కేంద్రానికి సరిపడా మందులను ఎప్పటికప్పుడు తెలుసుకొని పంపించాలని, మనం ఇచ్చే మందులు పేద రోగులకు అందించి వారి ఆరోగ్య పరి రక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పి ఓ (CHI)డాక్టర్ చందు నాయక్, పిఓ (NCD)డాక్టర్ డి.రామారావు, డెమో సాంబశివ రెడ్డి, ఎన్ హెచ్ ఎం డీపీవో దుర్గ, ఎన్ సి డి కోఆర్డినేటర్ సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన

-ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్.



కల్లూరు జనవరి 09(ప్రజా జ్యోతి):



మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ 1అంగన్వాడి కేంద్రం లో నూతనంగా నిర్మించిన భవనాన్ని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.ఏ సి డి పి ఓ రత్తమ్మ,కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం లోకారం పుల్లయ్య బంజర బత్తులపల్లి కప్పలబందం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాగమయి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేయించిన సుమారు రూ.5 లక్షల 40 వేల రూపాయల విలువగల 17 చెక్కులు లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది ఎమ్మెల్యే రాఘమయిని,ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాంబశివుడు,ఎంపీడీవో చంద్రశేఖర రావు,ఏసిడిపిఓ మెహ్రూనిస్సా బేగం,ఎస్సై హరిత, పంచాయతీరాజ్ ఏఈ రాజా,గ్రామ కార్యదర్శి సుధారాణి,కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర చౌదరి,యాసా శ్రీకాంత్, ఆళ్లకుంట నరసింహారావు,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పరిమి భరత్ పెద్దబోయిన శ్రీను,మూకర విజయ రావు,బైర్ల కాంతారావు,అంగన్వాడి టీచర్లు శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, వాణిశ్రీ సరస్వతీ, రుక్మిణి, లక్ష్మి ఆయాలు కల్పనా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు

-మండలవ్యవసాయశాఖఅధికారి.రామదుగు.వాణి



పాలేరు జనవరి09 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని కిష్టాపురం గ్రామంలో రైతులకు పామాయిల్ పంట సాగుపై మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకున్నదని, కావున రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు మొగ్గు చూపాలని కోరారు. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు చేసుకోవచ్చని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేయడం జరిగింది. పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరం నుండి 20 ,25 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, మొక్కలు, డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి ,మిర్చి వంటి పంటలలో ఎదురవుతున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. అనంతరం . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

# మందలపు కుటుంబానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల



సత్తుపల్లి జనవరి9 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని తాళ్ళమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. గురువారం ఆయన దిశదినకర్మ కావడంతో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబులు వారి స్వగృహానికి వెళ్లి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతి కి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ రాజేంద్రప్రసాద్,మందపాటి ముత్తారెడ్డి, ప్రముఖులు పాల్గొన్నారు.

# మిస్ట్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు




సత్తుపల్లి జనవరి9 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఉమెన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ముందస్తుగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థలో,వివిధ విభాగాలైన డిప్లమా ఇంజినీరింగ్ ,అగ్రికల్చరల్ డిప్లమా ,బిటెక్, ఎంటెక్, బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ మరియు ఎంబీఏ,బిఈడీ కోర్సులలో విద్యను అభ్యసిస్తున్న బాలికలకు సంక్రాంతి విశిష్టత ,తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే అంశంపై రంగోలి(ముగ్గులు) పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో 263 మంది బాలికలు,52 టీములుగా ఏర్పడి ముగ్గులు వేయడం వేసినారు. ఈ పోటీలో విద్యార్థులు కళాత్మకంగా వేసిన ముగ్గులను చూపరులను ఆకట్టుకున్నాయి. మిస్ట్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అత్యున్నత కళాత్మకంగా వేసిన ముగ్గుల,టీముల నుండి విభాగాల వారీగా ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యం నిపుణులు డాక్టర్ కొప్పుల తులసి చేతుల మీదుగా విజేతలు అయిన టీములకు బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగస్వాములు అవ్వడం ద్వారా దేశం గర్వించి,మంచి పౌరులుగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ , సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు , చైర్మన్ కంచర్ల సత్యనారాయణ , ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ , ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.రామచంద్రరావు , మిస్ట్ ఉమెన్ వెల్ఫేర్ కమిటీ కోఆర్డినేటర్ టి.పద్మజ్యోతి సభ్యులు టి.శ్రీదేవి ,కే.నిరోషా , జి.ఆషారాణి, కే.సుజాత, సిహెచ్.పావని , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టా ఆరోగ్యమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మట్టా





సత్తుపల్లి జనవరి9 ప్రజా జ్యోతి.

ప్రముఖ సంఘసంస్కర్త, డాక్టరేట్,మాజీ ఎంపీపీ, మహిళా చైతన్య సంఘం అధ్యక్షురాలు,కీర్తిశేషులు డాక్టర్ మట్టా ఆరోగ్యమ్మ 3వ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అదేవిధంగా వారి తనయుడు డాక్టర్ దయానంద్ విజయకుమార్ ఆమె సమాధిపై నివాళులర్పించినారు. వర్ధంతి సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమల ఆనంద్ బాబు ఆమె చిత్రపటానికి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు పెట్టింది పేరుగా, గతంలో నిరుపేదలకు వైద్యం చేపించాలంటే డాక్టర్ మట్టా ఆరోగ్యమ్మ గారే చూసేవారని, కొన్ని లక్షల మంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించి, ఈ సత్తుపల్లి కి ఆదర్శంగా నిలిచినారని అన్నారు. ఎక్కడ సేవా కార్యక్రమం చేసిన ఆమె ముందుండేదని, మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను వివిధ పోటీలు ఏర్పాటుచేసి,వారికి సొంత ఖర్చులతో బహుమతులు అందజేసి ప్రోత్సహించిన ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. నిరుపేదలకు వైద్యం అందించి రూపాయి ఆశించకుండా ఉచితంగా సేవలు చేశారని కొనియాడారు. ప్రజల కోసం వారికి సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చి ఎంపీపీ పదవి పొంది ఆదర్శవంతంగా పరిపాలన ప్రజలకు ప్రజాసేవ చేశారని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో గాదె చెన్నారావు చల్లగొండ్ల నరసింహారావు కమల్ భాష మానుకోట ప్రసాద్ మట్ట చెన్నారావు గంద్ర విజయ సారధి రెడ్డి గోలి శ్రీనివాస్ రెడ్డి, తోట సుజలా రాణి వినుకొండ కృష్ణ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,చల్లగుండ్ల కృష్ణయ్య,ఆశ హాస్పిటల్ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలోకి రావాలంటే గోదావరి జలాలు ఇస్తేనే వస్తా అని చెప్పా

**-నా జీవిత కోరిక రైతులకు సాగునీరు అందించడమే..**

**-రేవంత్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలి..**

**-సొసైటీ కార్యాలయం ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**







తల్లాడ, జనవరి 9 (ప్రజా జ్యోతి న్యూస్):

గోదావరి జలాలు రైతులకు ఇస్తేనే పార్టీలోకి వస్తానని ఆనాడు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని గంగిదేవిపాడులో నూతనంగా నిర్మించిన సొసైటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. భవిష్యత్ లో గంగదేవిపాడు, కృష్ణానది, కట్టలేరు, పాలేరు, కృష్ణానది ద్వారా నీరు రాకపోతే గోదావరి జలాలతో రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. రైతు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమని, ఇది అందరి ప్రభుత్వం అన్నారు. రేవంత్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. నా జీవిత కోరిక రైతులకు సాగునీరు అందించడమేనన్నారు. రైతు బీమా పథకానికి 3వేల కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేస్తామని, సీతారామ ప్రాజెక్టును తర్వాత గతినఈ పూర్తిచేస్తామని వెల్లడించారు. సీతారామ పూర్తయితే జిల్లా సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. తొలుత సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు రుణమాఫీ రైతులకు బోనస్ రైతు భరోసా పథకాలను అందిస్తుందన్నారు. మంత్రి తుమ్మల ఉమ్మడి రాష్ట్రాలకే అభివృద్ధి పదాత అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, నల్లమల వెంకటేశ్వరరావు, గణేశుల రవి, అడపా అనిల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి త్రివేణి విద్యార్థి ఎంపిక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



జనవరి 7 నుండి జనవరి 9 వరకు మూడు రోజుల పాటు జడ్చర్ల పోలేపల్లి సెజ్ ఎన్ఎంఐఎంఎస్ స్కూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బాలల విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల కు చెందిన విద్యార్థి మిల్లెట్స్ ఆవశ్యకత అనే అంశం మీద సెమినార్ లో 9వ తరగతికి చెందిన హరిచందన రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ బహుమతిని జడ్చర్ల ఎంఎల్ఏ జనంపల్లి అనిరుధ్ గారు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి శ్రీ జగదీష్, జిల్లా ఎన్ సి ఎస్ సి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మరియు త్రివేణి స్కూల్ సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు గారు పాల్గొన్నారు. ఈ అంశానికి షరీఫ్ గైడ్ టీచరుగా వ్యవహరించారు. బహుమతి సాధించిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి









**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఖిల్లా పైకి వెళ్లే రోప్ వే మార్గం, జాఫర్ బావి పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే, జాఫర్ బావి అభివృద్ధి తో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు, పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు కలెక్టర్ ఖిల్లా మెట్ల మార్గం ద్వారా అధికారులతో కలిసి ఖిల్లా పైకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే మార్గం, ఎక్విప్మెంట్, ఖమ్మం ఖిల్లాకు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై పరిసరాలను తిరిగి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ డా. శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖిల్లాపై పర్యాటకు లకు ఆహ్లాదం కలిగే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంత్రుల ఆదేశాల మేరకు ప్రజలకు అనుకూలంగా, ఖిల్లాకు పూర్వ వైభవం వచ్చే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సందర్శకులు ఖిల్లాకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలగకుండా వచ్చేలా ఏర్పాట్లతో పాటు ప్రత్యేక హంగులతో లైటింగ్, అనువైన పార్కింగ్ పనులు ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అర్బన్ తహసీల్దారు రవికుమార్, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఫిబ్రవరి15 లోపు ఎయిడ్ టు వాలంటరీ సంస్థలు దరఖాస్తు చేయాలి

**- గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి**

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

ఫిబ్రవరి15 లోపు ఎయిడ్ టు వాలంటరీ సంస్థలు దరఖాస్తు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయ లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనర్ గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లా లోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కొరకు పాటుపడే (ఎయిడ్ టు వాలంటరీ ఆర్గనైజేషన్) ప్రభుత్వేతర, స్వచ్ఛంద సంస్థల నుండి 2024-25 సంవత్సరానికి దరఖాస్తులు కోరుతున్నట్లు, అర్హత కలిగిన వారు ఫిబ్రవరి 15 లోగా ఆన్ లైన్ వెబ్ సైట (http:/ngo.tribal.gov.in) ద్వారా దరఖాస్తు చేసి హార్డ్ కాపీలను ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం నందు సమర్పించాలని, పూర్తి వివరాల కొరకు కార్యాలయ పని రోజులలో సంప్రదించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

**- చిలుకూరు పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

మధిర మండల పరిధిలోని చిలుకూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ చల్లా కోటయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్రతి ఒక్క వ్యక్తి ఒక మొక్కను నాటాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కేశవపట్నం ప్రమీల ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ డైరెక్టర్ నాళ్ళ భానుచందర్ గారు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి అనేక సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.వి , పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది దైవం భీమశంకరరావు, తుడుము రేణుక, బత్తుల కృష్ణవేణి, మారేపల్లి వెంకటకృష్ణ మహమ్మద్ బాజీ, బడినేని రామయ్య పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో రైతు దీక్ష.

**-తెలంగాణ రైతు సంఘం పిలుపు.**

పాలేరు జనవరి09 ప్రజా జ్యోతి

వ్యవసాయ పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనేరీ లో 45 రోజుల నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్ సింగ్ దాల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని కోరుతూ రైతునేత కు మద్దతుగా నేడు (శుక్రవారం) మండల కేంద్రంలో ఒక్కరోజు రైతు దీక్ష చేపడుతున్నట్టు తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బిక్కసాని గంగాధర్, తోటకూరి రాజశేఖర్ గురువారం ఒక ప్రకటన తెలియజేశారు. ఈ రైతు దీక్షకు రైతులు పాల్గొని మద్దతు తెలపాల్సిందిగా ప్రకటనలో తెలిపారు.

# 57వ డివిజన్లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నగరంలోని 57వ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర గాని మాధవ్ గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించి , విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పాల్గొనగా మాజీ జిల్లా అధ్యక్షుడు , రాష్ట్ర నాయకుడు సన్నె ఉదయ్ ప్రతాప్ చేతుల మీదుగా ప్రథమ విజేతకు బహుమతిని అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్ , నాయకులు కనుమర్ల పూడి ఉపేందర్ , వక్క లంక సుబ్రహ్మణ్యం, దొడ్డ అరుణ, భవాని , ఈశ్వర ప్రగడ ,లలిత ,వెంకట్ గుప్తా , జ్వాల నరసింహరావు ,జ్యోతుల యుగంధర్, దాసరి మధు, బూతు అధ్యక్షులు సాయి ,అఖిల్, ఉమా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం

- పేస్టు బ్రష్లు పంపిణీ





కల్లూరు జనవరి 09(ప్రజా జ్యోతి):

స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య సేవలు అందించారు.గురువారం ఖమ్మం దంత వైద్యురాలు కిన్నెర రోజా రమణి పాఠశాలలో వంద మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యురాలు రోజారమణి మాట్లాడుతూ తాను ఉన్నత విద్యను ఈ పాఠశాలలో చదివానని తాను చదివిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దంత వైద్యం అందించాలని ఉద్దేశంతోనే స్వచ్ఛందంగా ఉచిత వైద్యం ఏర్పాటు చేశానని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం బ్రష్ చేసుకుంటే దంత సమస్యలు రావన్నారు.బ్రష్ చేసే విధానం గురించి వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఉచితంగా రూ. 8 వేల రూపాయలు విలువ గల బ్రష్ లు పేస్టులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తనకు పాఠాలు చెప్పిన గురువు ప్రస్తుతం పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు వాసిరెడ్డి నాగపద్మను శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు వైద్య సేవలు అందించిన రోజారమణికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరక రామారావు,రమాదేవి,ఎం వెంకటేశ్వరరావు, చల్లా అనిత కుమారి,ఫణి శంకర్ రెడ్డి,వేణి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి సతీమణి మాధురి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి









పాల్వంచ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పాల్వంచలోని పెద్దమ్మతల్లి ఆలయాన్ని గురువారం సందర్శించారు. భద్రాచలం ముక్కోటి దర్శనానికి వెళ్తూ మార్గ మధ్యలో పాల్వంచలో ఆగారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మాధురిని ఘనంగా సత్కరించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి, రాష్ట్ర నాయకురాలు విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. ఈ చెక్కులను లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అందజేశారు. మొత్తం 26మంది లబ్ధిదారులకు రూ. 6.69 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచ్





పెనుబల్లి, జనవరి 09, ప్రజాజ్యోతి :

పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో సర్పంచ్ గా పనిచేసిన భూక్య పంతులీ మరియు బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇంకా పనిచేసిన భూక్య ప్రసాద్ లు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ మట్టా దయానంద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు మరియు కీసర శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవటం జరిగింది. భూక్య పంతులీ, భూక్య ప్రసాద్ లకు మట్టా దయానంద్ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. వీరితో పాటుగా విఎం బంజర గ్రామానికి చెందిన 30 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వంగామూత్యాలబంజర్ మాజీ ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా దామోదర్, మేకతోట్టి కాంతయ్య, గోగినేని రమేష్, సత్యం, భూక్య పుల్లయ్య, తేజావత్ బాజీ నాయక్, భూక్య శంకర్ నాయక్, వంగ నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో

# కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న నాయిబ్రాహ్మణ నాయకులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు గారు,నగర కాంగ్రెసు కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పొట్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ దుబ్బకుల వెంకటప్పయ్య ని నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది ఇది తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేసినారు.. అందరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్ లు పాల్గొన్నారు. అదే విధంగా నాయి బ్రాహ్మణ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్నారు యం. హరి, జే. రామారావు, ఆవుదుర్తి శేఖర్, యం.రమేష్, యం.రిషి, యం.రాజేష్, యం.సరోజ, జీ. లోకేష్, జీ, మల్లిక, ఆర్.చరణ్, వెల్మమందల్ పద్మ, దినకొండ స్వప్న, తురక హేమ, జంపాల నాగశ్రీ, బలబతుల పార్వతమ్మ, జంపాల సుధాకర్, నరసమ్మ, దాడిగల ఉపేంద్రమ్మ, వి. చంద్రవెంకటేశ్వరరావు, ఏన్కూరు మండలం దుబ్బాకుల వెంకటప్పయ్య, కొనిజర్ల మండలం గుడివిడ వెంకటేశ్వర్లు, చింతకాని మండలం సూత్రపు రాంబాబు, వైరా మండలం కేతవరపు నారాయణ, వివిధ మండలాల కార్యదర్శులు ఖమ్మం అర్బన్ జంపాల రామకృష్ణ, కూసుమంచి ఆళ్లగడప నాగభూషణం, తుముల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.





## కృష్ణమూర్తి విగ్రహానికి శంకుస్థాపన చేసిన

### -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



తల్లాడ, జనవరి 9 ( ప్రజా జ్యోతి న్యూస్ ):

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భూమి పూజ చేశారు. తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో కూడలి రావిచెట్టు వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి తనయుడు ప్రముఖ కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పినపాక నుండి బిల్లుపాడు వరకు ర్యాలీగా నిర్వహించి పూలతో మంత్రికి స్వాగతం పలికారు. మంత్రితోపాటు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామినేని రామ అప్పారావు, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన

### -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

గురువారం మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొంది ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆత్కూరు గ్రామానికి చెందిన పి ప్రమీలలి కు 60 వేల రూపాయల విలువ గలిగిన చెక్ అందజేయడం జరిగింది. మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బినిడమనూరి వంశీకృష్ణ, అల్లాడి గోపాలరావు, బండారి నరసింహారావు, ఆదిమూలం శ్రీనివాసరావు,రామారావు మైలవరపు చక్రి ఆత్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లె పోగు సత్యానందం తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



పెనుబల్లి, జనవరి 09, ప్రజాజ్యోతి:

పెనుబల్లి మండల పరిధిలోని మరలకుంట గ్రామంలో గురువారం తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ యాదవులకు రెండు లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేస్తున్నదని అన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి యాదవ కురుమల వల్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న నెరవేర్చడం లేదని విమర్శించారు. జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ పథకంలో మూడేళ్ల క్రితం లబ్ధిదారుల వాటా కింద ఒక్కొక్కరు 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీశారని తెలిపారు. మూడేళ్లుగా డీడీలు దగ్గర పెట్టుకుని అవినీతి జరిగిందని శాఖతో నేటి ప్రభుత్వం వారికి గొర్రెలు ఇవ్వకుండా డీడీలు వాపస్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. అప్పులు చేసి వడ్డీలు కట్టుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండేళ్ల నుంచి గొర్రెల కు నట్టల మందు కూడా ఇవ్వడం లేదన్నారు. పశు వైద్యశాలలో కనీసం మందులు కూడా అందుబాటులో ఉండటం లేదన్నారు. రకరకాల వ్యాధులతో గొర్రెలు చనిపోతున్న పట్టించుకునే నాధుడే లేడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారులపై ఫారెస్ట్ అధికారులు దాడులు ఎక్కువయ్యాయి అన్నారు. నేటికీ ప్రభుత్వానికి యాదవ కురమల సంక్షేమ పట్ల ఒక స్పష్టమైన విధానం లేదని, ఇప్పటికి పశుసంవర్ధక శాఖకు ప్రత్యేకమైన మంత్రి లేరని శాఖకు ప్రత్యేక డైరెక్టర్ ను ఇతర అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల ఉపాధ్యక్షుడు కొప్పుల నారాయణరావు తో పాటు సంగం సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన అడపా అనిల్



తల్లాడ, జనవరి 9 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో నాయకులు, యువకులు సన్మానించారు. నూతనకల్లు గ్రామంలో ఎమ్మెల్యేకు ఆయన పుష్పగుచ్ఛం అందించి శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, దుగ్గిదేవర రవీంద్ర, వరికొల్లి వంశీ, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు ఆదేశాలతో మంజూరైన

- చెక్కులను లబ్ధిదారులకు అందజేత





మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ నుంచి మంజూరైన చెక్కులను మండల పరిధిలోని మహదేవపురం గ్రామానికి చెందిన బాడిశ నాగమణి, మర్లపాడు గ్రామానికి చెందిన వేల్పుల వనజాక్షికి మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్‌లి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కునేందుకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగ పంచుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,పులి బండ్ల చిట్టిబాబు, సేవదళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాస్, రావిరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాయకులను తిట్టి అభివృద్ధి చేసుకోండని చెబుతా

-తల్లాడ మండలం అంటే ప్రత్యేక అభిమానం..

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఛలోక్తి..





తల్లాడ, జనవరి 9 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలం అంటే నాకు ప్రత్యేకమైన అభిమానమని, నా దగ్గరకు వచ్చిన మండల నాయకుల్ని తిట్టు మరీ మండలాన్ని అభివృద్ధి చేసుకోండని చెబుతానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చలోక్తి విసిరారు. గురువారం తల్లాడ మండల పర్యటనలో మంత్రి తుమ్మల ఈ వ్యాఖ్యలు చేశారు. 1983 సంవత్సరంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో తల్లాడ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల కోసం వచ్చానని, ఏ గ్రామానికి వెళ్లాలన్నా బైక్ వెళ్లే పరిస్థితి లేక నడిచి వెళ్లానని గుర్తు చేశారు. ఆనాడు గ్రామాల్లో ఉన్న నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, లాలయ్య, నరసింహారెడ్డి, రామయ్యలను కలిసినట్లు వివరించారు. ఆనాడు నాయకులు వేరే పార్టీల్లో ఉన్నప్పటికీ నేను వస్తే మాత్రం నాతోనే ఉండేవారని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నన్ను కలిసిన తరువాత నాయకులు ఎవరు పార్టీ గుర్తులు వారు జేబులో నుంచి తీసి మండలానికి వచ్చేవారని అన్నారు. అలా ఉన్న తల్లాడ మండలంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని వెల్లడించారు. రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలని నా కోరికన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడతున్నంతసేపు స్థానిక నాయకులు, హాజరైన సభికులు శ్రద్ధగా విని నవ్వుతూ చర్చించుకోవడం విశేషం.

## కలకొడిమ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

- ఆలయ చైర్మన్ దిరిశాల దాసురావు..



తల్లాడ, జనవరి 9 (ప్రజా జ్యోతి న్యూస్):

లితల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో కలకొడిమేశ్వర రామాలయంలో నవగ్రహాల నిర్మాణానికి గురువారం దాతలు వితరణ అందించారు. కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం రాఘవరెడ్డి, వాణి దంపతుల కుమార్తె ప్రముఖ ఎన్నారై భావన 30వేలు వితరణ అందించారు. ఈ నగదును ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు, తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల దంపతులకు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాసురావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ముందుకొచ్చిన దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ఆలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించాలని కోరారు. అనంతరం దాతలను ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దిరిశాల చిన్న నరసింహారావు, చింతనిప్పు భద్రయ్య, షేక్ హుస్సేన్, దిరిశాల వెంకటయ్య, వడ్డే కృష్ణవేణి, చెరుకుమల్లి పుష్పావతి, వడ్డే వెంకటయ్య, యలుగోటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సంపదలు ఇచ్చే వ్రతం... "శ్రీ వ్రతం"

-ప్రవచనకర్త: నల్లాన్ చక్రవర్తుల సీతారామానుజాచార్య



పెనుబల్లి, జనవరి 09, (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండల పరిధిలోని మండలపాడు గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు గురువారం తిరుమల తిరుపతి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ప్రవచనకర్త నల్లాన్ చక్రవర్తుల సీతారామానుజాచార్య స్వామి భక్తులకు ప్రవచనాన్ని భోదించారు. ఈ సందర్భంగా సీతారామానుజాచార్య ప్రసంగిస్తూ మనుషులను మంచి మార్గం వైపు నడిపిస్తూ, అందరూ కలిసికట్టుగా సమాజంలో సంఘజీవిగా ఎలా ఉండాలో ఆనాడు గోదాదేవి ఆచరించి మనకు అందించిన వ్రతం శ్రీ వ్రతం అని,ఈ వ్రతం భక్తులకు సిరి సంపదలను అందిస్తుందని, దినినే ధనుర్మాస వ్రతం అని అంటారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు, పేద ప్రజల పెన్నిధి కందాల నిండు నూరేళ్లు వర్ధిల్లాలి

**-తిరుమలాయపాలెం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న**

**తిరుమలాయపాలెం, జనవరి 9, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి 65 వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో తిరుమలాయపాలెం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాష బోయిన వీరన్న మాట్లాడుతూ ఆపద్బాంధవుడు, పేద ప్రజల పెన్నిధి కందాల ఉపేందర్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషాలతో ఉండాలని ఇంకా ఉన్నతమైన పదవులు బాధ్యతలు పొందాలని పాలేరు ప్రజలకు ప్రతి ఒక్కరికి మీ ఆశీర్వాదం ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. తదన అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన భాషబోయిన వీరన్న కేక్ కట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల నుండి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కందాల ఉపేందర్ రెడ్డి అభిమానులు అందరూ పాల్గొని కందాల 65 వ జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో అలస్యం నాగేశ్వరావు, బోడ మంచ



నాయక్, చామకూరి రాజు, బానోత్ రవి ఆర్మీ, పరికపల్లి చంద్రశేఖర్, ఎస్కే చందు, ధరావత్ శంకర్, బానోత్ మోహన్, ధరావత్ నరేష్, పోలుపొంగు రామచంద్రు, వనవాసం వెంకటరెడ్డి, ఒసేపొంగు వెంకన్న, బండారు దేవేందర్ రెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, పోలేపొంగు వెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీనివాస్, కొమ్ము వీరబాబు, గంట కృష్ణ, అశోక్, భోగవరపు శ్రీకాంత్, ఎస్కే పాషా, బిక్య లక్ష్మణ్, గుగులోతు రాంబాబు, జక్కుల వీరన్న, వేల్పుల సైదులు, బొల్లికొండ రమేష్, ఆలుదాస్ ఆంజనేయులు, బంధ్ల సురేష్, బచ్చోడు రామకృష్ణ, కొంద్రు రామచంద్రు, కొత్త ఎంకన్న, వశపొంగు వెంకన్న, అజ్మీర తండా రమేష్, మంగ్య మోహన్, జగదీష్, తన్నె ప్రకాష్, సురేష్, వీరన్న, రమేష్, కార్తీక్, శీను నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..



**తల్లాడ, జనవరి 9 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలో గురువారం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సుడిగాలి పర్యటన చేశారు. సందర్భంగా పలు గ్రామాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. గొల్లగూడెం గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన, తల్లాడ ఎస్సీ కాలనీలో గేదెల కొట్టానికి ప్రారంభం, తల్లాడలోని మల్లారం రోడ్డు పలాభివృద్ధి కార్యక్రమాలకు, తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్ లో ఫౌంటెన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా తల్లాడ మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యే. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, బీరెడ్డి ముత్తారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దగ్గుల రఘుపతి రెడ్డి, గోవిందు శ్రీనివాసరావు, జక్కంపూడి కిషోర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గ వ్యాప్తంగా మెగా ముగ్గుల పోటీలు

**-కూసుమంచిలో 1000మంది మహిళలతో ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నాం.**

**-ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు హాజరవుతున్నారు.**

**-ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి.**

**పాలేరు జనవరి 9 ప్రజా జ్యోతి**

సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూసుమంచి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణంలో మెగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సుమారు 1000 మంది మహిళలతో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ వ్యాప్తంగా 2వేల మంది మహిళలతో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కూసుమంచి మండల కేంద్రంలో జరిగే సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలకు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు హాజరవుతున్నట్లు క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే మహిళలందరికి ప్రత్యేక బహుమతులను మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ఉన్నత



పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామని, మొత్తం పది బహుమతులతో పాటు పాల్గొనే వారందరికి ప్రత్యేక బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలేరు నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరుకావాలని కోరారు. సంబరాలకు స్థలాన్ని సిద్ధం చేసిన నాయకులు.సంక్రాంతి పండుగ సందర్భంగా కూసుమంచి లో నిర్వహించే సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలకు కూసుమంచి ఉన్నత పాఠశాల మైదానాన్ని సర్వం సిద్ధం చేశారు. ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి సూచన మేరకు కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గ్రౌండ్ ను సర్వం సిద్ధం చేశారు. దోజర్లతో క్లీన్ చేయించిన అనంతరం పెద్ద ఎత్తున పండుగ ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 1000మంది ఒకే సారి ముగ్గులు వేసే విధంగా గ్రౌండ్ ను సిద్ధం చేస్తున్నారు. సభా వేదికతో పాటు గ్రౌండ్ ను హంగులతో సిద్ధం చేస్తున్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# శ్రీనివాస్ ను చరవాణిలో పరామర్శించిన సండ్ర

**కల్లూరు జనవరి 09(ప్రజా జ్యోతి) :**



ఖమ్మం సంకల్ప హాస్పిటల్ నందు ఎస్ న్యూస్ ఛానల్ శ్రీనివాస్ గత 8 రోజులు నుంచి హార్ట్ ఎటాక్ తో సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చరవాణి ద్వారా ఇస్సపల్లి శ్రీనివాస్ ను,కుటుంబ సభ్యులను అతని ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలియజేశారు. అతను త్వరగా కోలుకొని హాస్పిటల్ నుండి క్షేమంగా ఇంటికి వెళ్లాలని ఆయన కోరారు.డాక్టర్ గంగరాజు,డాక్టర్ సీతారాం ఆధ్వర్యంలో ఆపరేషన్ చేసి శ్రీనివాస్ని ప్రాణాపాయము నుంచి కాపాడినందుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



# మచ్చలేని మహా నాయకుడు, మంచితనానికి మారుపేరు - కందాళ

**-కందాళ పై అభిమానం చాటుకున్న యువ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి**

**తిరుమలాయపాలెం, జనవరి 9, ప్రజా జ్యోతి :**




పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి 65 వ పుట్టిన రోజు సందర్భంగా తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో వారి స్వగ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో స్వయంగా తయారు చేయించిన స్వీట్స్, బూంది పొట్లాలను 350 కుటుంబాలకు పంపించేశారు. అనంతరం రాజారం గ్రామం సెంటర్లో కందాళ ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ మచ్చలేని మహా నాయకుడు, మంచితనానికి మారుపేరు, కందాళ ఉపేందర్ రెడ్డి అని, పేద ప్రజలకు కష్టం వస్తే నేనున్నానంటూ ప్రతి ఒక్కరిని ఆదుకున్న ఆపద్బాంధవుడు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. అలాంటి మనసున్న మంచి నాయకుడను దూరం చేసుకోవడం పాలేరు ప్రజల దురదృష్టమని వారన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మీ రాక కోసం పాలేరు ప్రజలు ఎదురుచూస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేల్పుల మల్లయ్య , పేర్ల మల్లయ్య, గుండాల మల్లయ్య, గణేష్, మందుల ఎల్లయ్య సామ వెంకటరెడ్డి, లింగారెడ్డి , సురేందర్ రెడ్డి , మల్సూర్ రెడ్డి, చిన్న రాంరెడ్డి , పేర్ల సంపత్, తిరుమల్ రెడ్డి రవీందర్ రెడ్డి, ఏనుగు సురేందర్ రెడ్డి, కందాల సురేందర్ రెడ్డి, జంపాల రమేష్, రంగాపురం రవి గౌడ్, సామ శివ సాయి రెడ్డి, ధరావత్ శంకర్, గ్రామ పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.